క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని వినతి

స్టేషన్ మహబూబ్‌నగర్: గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, సత్తూరు వెంకటస్వామిగౌడ్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తాం



మహమ్మదాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ అందజేశారు. మాజీ ఎంపీపీ శాంతీబాయి, కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, ఈసా, రహీం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం బ్రాహ్మణవాడీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం నుంచి ఈనెల 13 వరకు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు.. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండ వెంకటేశ్ వెల్లడించారు. ఆలయంలో బుధవారం ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రధాన అర్చకులు రాఘవేంద్రశర్మ, సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల వేణుగోపాల్, కోశాధికారి తల్లం నాగరాజు, ప్రతినిధులు ఎదిరె ప్రమోద్‌కుమార్, కొండ చక్రధర్‌గుప్త, జానకిరాములు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సరస్వతీదేవి ఆలయంలో పల్లకీసేవ



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని విజ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో బుధవారం రాత్రి అమావాస్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలతో పాటు అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగరాజుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

జడ్చర్ల టౌన్: వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు మేడిశెట్టి రామకృష్ణ తెలియజేశారు. మొదటి రోజు మహాగణపతిపూజ, అంకురార్పణ, హోమాలు ఇతర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

నిలిచిన పనులు

మాగనూర్: మండలంలోని తళంకేరి లపంచాయతీ భవనం శిథిలావస్థలోని పాఠశాల భవనంలో కొనసాగుతుంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేయడంతో మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు వేగంగా నిర్మాణం చేసుకుని, ప్రారంభించుకున్నారు. తళంకేరి గ్రామ పంచాయతీ భవనం మాత్రం ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. అర్ధాంతరంగా నిలిచిన పనులతో గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ పనులు నిలిచి కొన్ని నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. భవన నిర్మాణ పనులు చేపట్టిన అధికారుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇప్పటికైనా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేటి నుంచి ఉపవాస ప్రార్థనలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో గురువారం నుంచి ఈనెల 5 వరకు ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు రెమా వర్షిప్ సెంటర్ డైరెక్టర్ పాస్టర్ బీఎస్.పరంజ్యోతి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉపవాసం ఉండి దేవుడిని ప్రార్థించాలనే ఉద్దేశంతో ఏటా మూడు రోజులపాటు ఉపవాస ప్రార్థనల్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రసంగికులు జెర్మియా, కేవీ.పాల్, ప్రశాంత్‌జోష్, జోయెల్‌బాబు, ప్రశాంత్, సవారపు చిన్ని, పాల్‌రాజు హాజరై శక్తివంతమైన దేవుని వాఖ్యాన్ని అందించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విశ్వాసులందరూ హాజరు కావాలని ఆయన కోరారు.



జిల్లా కేంద్రంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



భూత్పూర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సంకలమద్దిలో..



జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ..

గాంధీజీ మార్గంలో నడుద్దాం..

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా బుధవారం గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

■ గాంధీ ఆశయాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని కలెక్టర్ విజయేందిర అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, డీఆర్‌డీఓ నర్సింహులు, డీపీఓ పార్థసారథి, డీపీఆర్‌ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

■ జడ్చర్లలో పాత బజార్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

■ హన్వాడ, నవాబుపేట, మిడ్జిల్, అడ్డాకుల, మూసాపేట, దేవరకద్ర, మహమ్మదాబాద్, గండేడ్ లలోనూ గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు.



గాంధీకి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర, ఇతర అధికారులు

■ అన్నాసాగర్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..

■ గాంధీ జయంతి సందర్భంగా బీజేపీ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం జెడ్పీ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహం చుట్టూ స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, అంజయ్య, చెన్న వీరయ్య పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను సాధిద్దాం

గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని.. గాంధీజీ గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోతులమడుగులో గ్రామసభలో పాల్గొని మాట్లాడారు.

గాంధీజీ విగ్రహావిష్కరణ..

స్టేషన్ మహబూబ్‌నగర్: గాంధీజీ చూపిన మార్గంలో నడుద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం అశోక్‌టాకీస్ చౌరస్తాలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రిల జయంతి నిర్వహించారు.



పెద్దర్పల్లిలో..



మూసాపేటలో..



జడ్చర్లలో..



వెన్నాచేడ్‌లో..



అప్పంపల్లిలో..



అన్నాసాగర్‌లో..



దేవరకద్రలో..



నవాబుపేటలో కార్మికులను సన్మానం

గుంతలమయంగా రహదారి



భూత్పూర్: మున్సిపాలిటీలోని గోప్లాపూర్ వద్ద రహదారి గుంతలుగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ దారిలో నిత్యం నాగర్‌కర్నూల్, శ్రీశైలంకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. రాత్రి వేళల్లో రహదారి గుంతలు కన్పించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు చొరవ తీసుకొని రహదారికి మరమ్మతు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

37వ వార్డులో టీఎఫ్‌డీసీ పైలట్ సర్వే

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 37వ వార్డులో ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు (టీఎఫ్‌డీసీ) పైలట్ సర్వే నిర్వహించనున్నారు. దీనికోసం ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సద్దలగుండు, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ఈ బృందాలు ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలను సమగ్రంగా నమోదు చేయనున్నారు. ఆయా బృందాలకు మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఓ మహమ్మద్ ఖాజా, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘాన్సీరాం, రూరల్ తహసీల్దార్ వి.సుందర్‌రాజ్, రూరల్ ఎంపీడీఓ కరుణశ్రీ నేతృత్వం వహిస్తారు. కాగా, ఈ సర్వేలో భాగంగా వార్డు ప్రజలందరూ తమ పేర్లతో పాటు పూర్తి వివరాలను తప్పక నమోదు చేయించుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు ఘననివాళి



జడ్చర్ల టౌన్: నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకేశవులు 120వ జయంతి పురస్కరించుకుని బుధవారం ఘన నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి కుటుంబసభ్యులు, ఆయా పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. కొత్తకేశవులు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించిన బహుమతులు అందజేశారు.

కుల నిర్మూలనే కేవీపీఎస్ లక్ష్యం

అడ్డాకుల: కుల నిర్మూలన, ఆత్మగౌరవం, సమానత్వమే లక్ష్యంగా 26 ఏళ్ల కిందట కేవీపీఎస్ ఏర్పడిందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో బుధవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి కేవీపీఎస్ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు మాట్లాడారు. అంటరానితనం, వివక్షపై అనేక ఆందోళనలు చేసిన ఘనత కేవీపీఎస్‌దేనన్నారు. దళితులపై జరుగుతున్న దాడులపై ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి కేవీపీఎస్ అండగా నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, శేఖర్, ఆనంద్, జీవా, దయాకర్, నాగవర్ధన, ప్రశాంత్, ప్రవీణ్, కాశీం తదితరులు ఉన్నారు.



కేవీపీఎస్ జెండాను ఎగురవేస్తున్న బాలరాజు

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



సరుకులు అందజేస్తున్న సనాతన సారథి సంస్థ ప్రతినిధులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ అన్నారు. బుధవారం ఎనుగొండలోని సన్నిధి అనాథ శరణాలయంలో సనాతన సారథి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు సనాతన బాలరాజును అభినందించారు. రాములు, శ్రీనివాస్, బాలస్వామి, నారాయణ, అనిల్‌కుమార్, రాఘువేందర్ పాల్గొన్నారు.

దసరాకు డబుల్ ధమాకా..!



- రెండు నామినేటేడ్ పదవుల భర్తీ

నవాబుపేట: దసరాకు మండలంలో ఉన్న రెండు నామినేటేడ్ పోస్టులను భర్తీ చేసేలా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు పర్వతాపూర్ మైసమ్మ ఆలయం, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమించి పార్టీ శ్రేణులకు దసరా పండుగకు డబుల్ ధమాకా ఇస్తున్నట్లు ప్రకటించారు.

ఆనవాయితీకి జై కొట్టిన ఎమ్మెల్యే

మైసమ్మ చైర్మన్ పదవిని గతంలో మాదిరిగా అనవాయితీ ప్రకారం కాకర్లపహాడ్‌కే కట్టబెట్టారు. కాగా ఆలయం గ్రేడ్ పెరగటంతో 14 మంది పాలక వర్గం సభ్యులుగా ఉండే అవకాశం వచ్చింది. దీంతో గతంలో మాదిరిగా ఒకే గ్రామానికి కాకుండా పరిధిని విస్తరించాలని.. ఇతర గ్రామాలకు పాలకవర్గంలో చోటు కల్పించాలన్న ఆలోచన వచ్చినట్లు ప్రచారం జరిగింది. కానీ చివరికి గతంలోని ఆనవాయితీకే ఎమ్మెల్యే జైకొట్టారు. అయితే గతంలో చైర్మన్‌గా చేసిన అనుభవం ఉన్న జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. అలాగే పాలకవర్గం సభ్యులుగా పాశం రామస్వామి, గడ్డమీది మల్లేష్, మేగ్యానాయక్, శివరాజ్, రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, బాలకిష్టయ్య, బాలస్వామి, శాంతయ్య, నర్సింహులు, రాంచంద్రయ్య, రవిలను నియమించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే ఆమోదం తెలిపి సంబంధిత శాఖకు పంపించినట్లు చెబుతున్నారు.

● అదేవిధంగా మండలంలో ప్రత్యేకమైన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని కట్టబెట్టడంలో ఎమ్మెల్యే తన మార్క్‌ను చూపించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండలంలో అత్యధిక జనాభా కలిగిన వర్గం వారికి ఇవ్వనున్నారని చెబుతున్నారు. గతంలో ఎన్నడు చైర్మన్ పదవి దక్కని మెజార్టీ వర్గానికి మార్కెట్ చైర్మన్ పదవిని.. గిరిజనులకు వైస్ చైర్మన్ పదవిని అప్పగించినట్లు చెబుతున్నారు. దీంతో పాటు మూడు గ్రామాలకు ఒకరు చొప్పున మార్కెట్ డైరెక్టర్లను నియమించనున్నారు. అయితే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పొమాల్ గ్రామానికి చెందిన లింగం, వైస్ చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ తులసీరాంనాయక్‌ను నియమించారని చెబుతున్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

- పోలీసులకు ఫిర్యాదు

అడ్డాకుల: పొన్నకల్‌కి చెందిన రవికుమార్ అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడంతో అతడి భార్య చెన్నమ్మ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. కందూర్‌కి చెందిన చెన్నమ్మను రవికుమార్‌తో ఈ ఏడాది వివాహం జరిగింది. కొన్నాళ్లు బాగానే ఉన్నా ఇటీవల అదనపు కట్నం కోసం రవికుమార్ ఆమెను వేధించి తీవ్రంగా కొట్టాడు. దీంతో మనస్తాపానికి గురైన చెన్నమ్మ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తర్వాత బంధువులు ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. బుధవారం రవికుమార్‌పై చెన్నమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దాడి ఘటనలో కేసునమోదు

అడ్డాకుల: మండలంలోని కందూర్ గ్రామానికి చెందిన రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గ్రామానికి చెందిన రామకృష్ణ తన సమీప బంధువైన యాదగిరిని గత నెల 30న కర్రతో కొట్టాడు. దీంతో బాధితుడు బుధవారం ఠాణాలో ఫిర్యాదు చేయడంతో విచారించి రామకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తికి గాయాలు

మహమ్మదాబాద్: ఇద్దరు యువకులు గొడవపడగా ఒకరికి గాయాలైన ఘటన గాదిర్యాల్ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పుట్టాపహాడ్‌కి చెందిన గోపాల్, అంతారంనకు చెందిన వెంకట్రాములు గాదిర్యాల్ శివారుల్లో గిరిజనుల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకున్నారు. ఇదే విషయంలో ఇద్దరు పొలం దగ్గర మాట్లాడుకుంటూ ఘర్షణ పడ్డారు. మాటామాటా పెరిగిపోవడంతో వెంకట్రాములు బీరుబాటిల్‌తో గోపాల్ తలపై కొట్టాడు. దీంతో అతడికి తీవ్రంగా గాయాలయ్యాయి. గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి తల్లి పెంటమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో.. బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. తిరుపతిరెడ్డిని ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జయన్నగౌడ్, ఖాజాఘోరీ, రాజేశ్వర్‌రెడ్డి, బాలరాజు, మహేష్‌యాదవ్, శెట్టినాయక్, వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థులు



నవాబుపేట: నారాయణపేట జిల్లా కోస్గిలో గురువారం నుంచి జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈమేరకు విద్యార్థులు కావేరి, శ్రవంతిలను బుధవారం అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించింది. ప్రిన్సిపల్ మాధవి, పీఈటీ అర్చన పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేద్దాం



సాక్షినెట్‌వర్క్: అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుచుకుందామని పంచాయతీ కార్యదర్శి మమత అన్నారు. బుధవారం అప్పంపల్లిలో గ్రామసభలో మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో బుధవారం జరిగిన గ్రామ సభలో పలువురు గ్రామస్తులు సమస్యలపై స్పందించారు. గ్రామంలో నెల కొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మండలంలోని పెద్దగోప్లాపూర్, కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు ఇస్రంపల్లి గ్రామాల్లో సభలు జరిగాయి. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారులకు విన్నవించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈఓ సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహ్మదాబాద్, గండేడ్ మండలాల్లోని పలు గ్రామాల్లో సభలు జరిగాయి.

వైభవంగా శోభయాత్ర



దామరగిద్ద: మండల సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటకలోని యానగుంది క్షేత్రంలోని మాత మాణికేశ్వరి క్షేత్రంలో గురువారం నుంచి శరన్నవరాత్రి, బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగనున్నాయి. ఉత్సవాలకు పేటనుంచి పాదయాత్రగా దామరగిద్ద మీదుగా తరలిన వేంకటేశ్వరుడి విగ్రహ శోభయాత్రకు దామరగిద్ద భజన మండల ఘన స్వాగతం పలికింది. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, నాయకులు గోపాల్‌రావు, వెంకట్రాములు, రవికుమార్ పాల్గొన్నారు.